సాక్షి ప్రకాశం

ఆదివారం । 26 । నవంబర్ । 2023



వాన జోరు

జిల్లాలో నాలుగు రోజులుగా విస్తృతంగా వర్షాలు పడుతున్నాయి. పలుచోట్ల వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. చెరువులకు నీరు చేరింది.

- 8లో..



పరిహారం చెల్లింపు వేగవంతం చేయాలి

జాతీయ రహదారుల భూసేకరణలో నష్టపరిహార చెల్లింపు వేగవంతం చేయాలని జేసీ శ్రీనివాసులు ఆదేశించారు.

- 8లో..

వాతావరణం

గరిష్టం/కనిష్టం
30.2/24.2

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. వర్షం కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

జెడ్పీ ఉద్యోగులు 10 మందికి పదోన్నతి



ఉత్తర్వులు అందజేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

ఒంగోలు సిటీ: జిల్లా ప్రజా పరిషత్‌లో యాజమాన్య పరిధిలోని వివిధ కార్యాలయాల్లో పని చేస్తున్న పది మందికి సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పించి, ఉత్తర్వులు అందజేసినట్లు జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. శనివారం జిల్లా ప్రజాపరిషత్‌లో 8 మంది జూనియర్ సహాయకులుగా, 2 టైపిస్టులకు కలిపి 10 మంది సీనియర్ సహాయకులుగా పదోన్నతి కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ బి.జాలిరెడ్డి, డీవై సీఈఓ సి.హనుమంతరావు, పరిపాలనాధికారి వాకా శ్రీనివాసరెడ్డి, ఏపీ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.విద్యాసాగర్‌రెడ్డి, ఎం.కిరణ్‌కుమార్, గుమస్తా బి.కుమారి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు బొద్దికూరపాడు విద్యార్థులు

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని బొద్దికూరపాడు ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు రవి ప్రసాద రెడ్డి తెలిపారు. కర్నూలులో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించిన 67వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఆటల పోటీల్లో అండర్ 19 బాలుర విభాగంలో పదో తరగతి విద్యార్థి జీ కుమార్ శివ రామకృష్ణ మొదటి స్థానంలో నిలిచి ప్రతిభ కనబరిచారు. పూణేలో జరిగే జాతీయ స్థాయి రగ్బీ జట్టుకు రాష్ట్రం నుంచి మొదటి స్టాండ్‌బైగా ఎంపికైనట్లు తెలిపారు. అండర్-14 బాలికల విభాగంలో తులసి హర్షిణి తృతీయ స్థానం, అండర్ 17 బాలికల విభాగంలో బీ హేమలత తృతీయ స్థానంలో, అండర్ 17 బాలుర విభాగంలో డీ బ్రహ్మతేజ తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సురేష్, ఉపాధ్యాయులు ధనలక్ష్మి, రవి, అబ్దుల్ కరీం, వెంకటేశ్వర్లు, లలిత, స్వరూపారాణి అభినందించారు.

జిల్లా గ్రంథాలయంలో బ్యాక్‌లాగ్ పోస్టుల ప్రావిజనల్ లిస్ట్

ఒంగోలు మెట్రో: జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులకు సంబంధించిన ప్రావిజినల్ లిస్టును కమిటీ సభ్యులు విడుదల చేశారు. ఒంగోలులోని జిల్లా గ్రంథాలయ సంస్థలో ప్రావిజినల్ లిస్టు కమిటీ సభ్యులైన డీఈవో, ముఖ్య కార్య నిర్వహణాధికారి, పరిషత్ విద్యాశాఖ అధికారి, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ లైబ్రేరియన్, జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ జాబితాను విడుదల చేశారు. నోటీసు బోర్డులో ప్రావిజినల్ లిస్టు ఉంచారు. దీనికి సంబంధించి అభ్యంతరాలుంటే వచ్చేనెల 2వ తేదీ లోపు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల లోపు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో అందజేయవచ్చు.

జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు సాయిబాబ సెంట్రల్ స్కూల్ విద్యార్థి



విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల అకడమిక్ డైరెక్టర్, కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ఒంగోలు సెంట్రల్: అండర్ -17 జాతీయ స్థాయి బాలుర నెట్‌బాల్ పోటీలకు ఒంగోలు సాయి బాబ సెంట్రల్ స్కూల్ 8వ తరగతి విద్యార్థి బి.వేణుగోపాల్ ఎంపికైనట్లు పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సాయినాథుని శృతి తెలిపారు. ఆత్మకూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. విద్యార్థికి శనివారం పాఠశాల అకడమిక్ డైరెక్టర్‌తో పాటు కరస్పాండెంట్ జీవీ భాస్కర్, ప్రిన్సిపాల్స్ ఎం.మహేష్, శశిలక్ష్మి, పీడీ రాజు అభినందనలు తెలిపారు.

మిర్చిసాగు.. లాభాలపై ఆశలు



మార్కాపురం ప్రాంతంలో సాగవుతున్న మిర్చి

గతేడాది రైతులకు కాసుల వర్షం కురిపించిన మిర్చిసాగుపై రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం వాతావరణం అనుకూలించడంతో రైతులు దిగుబడులపై ఆశలు పెట్టుకున్నారు. జిల్లాలో ఈ పంట మొత్తం సాగువిస్తీర్ణంలో 70 శాతం పశ్చిమ ప్రకాశంలో సాగవుతోంది. యర్రగొండపాలెం, పుల్లలచెరువు, దోర్నాల, త్రిపురాంతకం, మార్కాపురం, పెద్దారవీడు, బేస్తవారిపేట మండలల్లో ఎక్కువగా పండిస్తున్నారు. ఈ సారి ఎకరాకు 20 క్వింటాళ్ల వరకూ దిగుబడి రావచ్చని రైతులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

- వర్షాలకు జీవం పోసుకున్న పంటలు
- జిల్లాలో 85,458 ఎకరాల్లో మిర్చి సాగు
- పశ్చిమ ప్రకాశంలోనే 59,219 ఎకరాల్లో పంట
- నాణ్యమైన దిగుబడిపై శాభావం

మార్కాపురం: ఈ ఏడాది రైతులు ఎర్రబంగారంగా భావించే మిర్చి పంట దిగుబడులపై ఆశలు పెట్టుకున్నారు. వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో పంటలు జీవం పోసుకున్నాయి. దీంతో మిర్చి రైతులు కూడా దిగుబడులు బాగా వస్తాయని ఆశలు పెంచుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా 85,458 ఎకరాల్లో మిర్చి సాగు కాగా అందులో పశ్చిమ ప్రకాశంలోనే సుమారు 59,219 ఎకరాల్లో సాగు చేశారు. గతేడాది 84,350 ఎకరాల్లో సాగు చేస్తే ఈ ఏడాది అదనంగా వెయ్యి ఎకరాల్లో మిర్చిని పండిస్తున్నారు.

గతేడాది మంచి ధర:

గతేడాది క్వింటా నాణ్యతను బట్టి సుమారు రూ.26 వేల వరకూ మధ్య ధరపలికింది. దీంతో ఈ ఏడాది మిర్చిసాగుపై రైతులు ఆసక్తి చూపారు. ఎకరాకు రకాన్ని బట్టి 18 క్వింటాళ్లు వచ్చాయి. సీజన్ ప్రారంభంలో వర్షాలు సరిగ్గా కురవలేదు. దిగుబడిపై దిగాలుగా ఉన్న రైతులకు ఇటీవల కురిసిన వర్షాలు ఊపిరినిచ్చాయి.పైర్లు పచ్చబడ్డాయి. రైతుల ఆశలు చిగురించాయి. ఈ దఫా దిగుబడులు సైతం పెరిగే అవకాశం ఉందని రైతులు అంటున్నారు. ఎకరాకు సుమారు 20 క్వింటాళ్ల వరకూ రావచ్చని అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది పశ్చిమ ప్రకాశంలోనే సుమారు 59,219 ఎకరాల్లో సాగుచేశారు. ఎక్కువగా యర్రగొండపాలెం, పుల్లలచెరువు, దోర్నాల, త్రిపురాంతకం, మార్కాపురం, పెద్దారవీడు, బేస్తవారపేట తదితర మండలాల్లో అధిక విస్తీర్ణంలో సాగుచేశారు. ఈ ఏడాది నారు కొనుగోళ్లు, సేద్యపు ఖర్చులు, ఎరువులు, పురుగు మందుల కోసం ఎకరాకు సుమారు 30 నుంచి 40 వేల రూపాయల వరకూ ఖర్చుపెట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు పైర్లు పచ్చబడ్డాయి. దీనితో దిగుబడులు 20 క్వింటాళ్ల వరకూ రావచ్చని అంచనా వేస్తున్నారు. గిట్టుబాటు ధర కూడా ఎక్కువగా ఉండొచ్చని భావిస్తున్నారు. సీఐఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టే మార్క్‌ఫెడ్ ద్వారా మార్కాపురంలోనే మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.



రైతులకు సలహాలిస్తున్న గోపీచంద్

జిల్లాలో ఇలా...

మండలం	సాగు (ఎకరాల్లో)
మార్కాపురం	4,506
కొనకనమిట్ల	3,401
అర్ధవీడు	3,412
కంభం	1,123
గిద్దలూరు	1,147
తర్లుపాడు	3,671
త్రిపురాంతకం	6,390
దోర్నాల	7,396
పుల్లలచెరువు	8,696
పెద్దారవీడు	5,780
బేస్తవారిపేట	3,579
యర్రగొండపాలెం	10,118
మార్కాపురం	4,506
ముండ్లమూరు	4,157
రాచర్ల	3,109
దర్శి	2,526
దొనకొండ	2,364

జిల్లాలో ఇలా...

మండలం	సాగు (ఎకరాల్లో)
కురిచేడు	1,996
నాగులుప్పలపాడు	1,938
పెద్ద చెర్లోపల్లి	1,487
పొదిలి	1,678
మర్రిపూడి	1,578
కనిగిరి	928
తాళ్లూరు	934
కొమరోలు	713
చీమకుర్తి	626
పొన్నలూరు	445
సంతనూతలపాడు	398
కొండపి	320
వెలిగండ్ల	217
మద్దిపాడు	190
పామూరు	130
హెచ్‌ఎంపాడు	161
సీఎస్‌పురం	181

మిగిలిన మండలాల్లో చాలా తక్కువ విస్తీర్ణంలో మిర్చి సాగులో ఉంది.

మంచి దిగుబడులు వస్తాయనుకుంటున్నా



ఈ ఏడాది నాలుగెకరాల్లో మిర్చి సాగు చేశాను. ఇటీవల కురిసిన వర్షాలకు పైరు బాగుంది. మంచి దిగుబడులు వస్తాయని అనుకుంటున్నాను. గతేడాది కూడా నాలుగెకరాల్లో సాగుచేశా, ఎకరాకు సుమారు 16 నుంచి 18 క్వింటాళ్ల వరకూ దిగుబడి వచ్చింది. దీంతో ఈ ఏడాది కూడా మిర్చి సాగు చేశాను.

– జే.ఆవులయ్య, మిర్చిరైతు, వేములకోట

తెగుళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి



జిల్లాలో ఈ ఏడాది 85,458 ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. పశ్చిమ ప్రకాశంలోని యర్రగొండపాలెం ప్రాంతంలో రైతులు ఎక్కువగా సాగు చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు తామరపురుగు ఉధృతి ఎక్కువగా ఉంది. ప్రస్తుతం పూత, కోత దశలో ఉన్నాయి. కొన్నిచోట్ల ఆకుముడత ఉందని రైతులు బొబ్బర, ముడత తెగుళ్లనుకొని మందులు పిచికారి చేస్తున్నారు. కేవలం సూక్ష్మపోషకాల లోపం వలన ఈ విధంగా వస్తాయి. దీని నివారణకు సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని పాటించాలి. 1 లీటర్ నీటిలో ఫార్ములా 6ను ఐదు గ్రాములు కలిపి 10 నుంచి 15 రోజుల వ్యవధిలో 3 నుంచి 4 సార్లు పిచికారి చేయాలి.

– గోపీచంద్, జిల్లా హార్టీకల్చర్ ఆఫీసర్, ఒంగోలు

లింగ ఆధారిత వివక్ష సరికాదు

- పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ దినేష్‌కుమార్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: లింగ ఆధారిత వివక్ష, హింస సరికాదని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అన్నారు. లింగ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారంలో భాగంగా ఈ నెల 25వ తేదీ నుంచి డిసెంబర్ 22 వరకు డీఆర్‌డీఏ, మెప్మా ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దానిలో భాగంగా రూపొందించిన పోస్టర్‌ను శనివారం ప్రకాశం భవనంలో ఆవిష్కరించారు. వారానికి ఒక అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామన్నారు. మొదటి వారంలో లింగ ఆధారిత హింస, రెండో వారంలో బాల్యవివాహాలు, మూడో వారంలో రక్తహీనత, నాల్గవ వారంలో ఆడపిల్లలకు విద్య అనే అంశాలపై గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. లింగ ఆధారిత వివక్ష, హింసకు పాల్పడబోమని స్వయం సహాయక సంఘాల మహిళతో పాటు వారి కుటుంబ సభ్యులతో ప్రతిజ్ఞ చేయించేలా కార్యక్రమాలు రూపొందించామన్నారు. దీనిలో స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని సంబంధిత అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. దీనిలో డీఆర్‌డీఏ, మెప్మా పీడీ రవికుమార్, ఐసీడీఎస్ పీడీ మాధురి, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీ అర్చన, డీపీఎంలు, ఏపీఎంలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

వైద్య రంగానికి పెద్దపీట

- మన ప్రాంతానికి మంచి వైద్యులు రావాలని ఆశపడ్డాం
- డాక్టర్లను తయారు చేసే మెడికల్ కళాశాలనే నిర్మించుకుంటున్నాం
- అతి త్వరలోనే అధునాతన వైద్యం అందుబాటులోకి రానుంది
- సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవంలో మంత్రి ఆదిమూలపు సురేష్



సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

పెద్దదోర్నాల: వైద్య రంగానికి జగనన్న ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కొనియాడారు. మండల కేంద్రంలో రూ.3 కోట్లతో ఆధునికీకరించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ గతంలో మండల కేంద్రంలో ఉన్న 30 పడకల వైద్యశాలను 50 పడకల వైద్యశాలగా మార్పు చేశారన్నారు. నూతనంగా కట్టిన వైద్యశాలలో అధునాతన వార్డులతో పాటు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయని చెప్పారు. దీంతో పాటు త్వరలోనే చెంచులకు నూతన కమ్యూనిటీ భవనాన్ని అన్ని వసతులతో నిర్మించనున్నట్లు ఆయన చెంచు గిరిజనులకు హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఓ సూపరింటెండెంట్‌తో పాటు 12 మంది ఇతర డాక్టర్లు, గైనకాలజిస్టు, ఆప్తమాలజిస్టు, జనరల్ ఫిజీషియన్, పిల్లల డాక్టర్లు అందరూ వైద్యశాలలోనే అందుబాటులో ఉంటారన్నారు. కొన్నేళ్ల క్రితం ఈ వైద్యశాలను 24 గంటల ఆస్పత్రిగా మార్చమని అధికారుల చుట్టూ తిరిగామని, అయితే ఈ రోజు మనం సర్వాంగ సుందరంగా నిర్మించుకున్న వైద్యశాలలోకి అధునాతన వైద్యం అందుబాటులోకి రానుందన్నారు. మరి కొద్ది రోజుల్లోనే రూ.50 కోట్లతో మండలంలోని ఐనముక్కలలో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ వైద్యశాల మూడు జిల్లాల ప్రజలకు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. మార్కాపురంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో అక్కడే ఉన్న జిల్లా ఆస్పత్రిని యర్రగొండపాలెంలోనో, పెద్దదోర్నాలలోనో ఏర్పాటు చేస్తామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. జగనన్న పాలనలో యర్రగొండపాలెం నియోజకవర్గంలోని వైద్యశాలలను రూ.79 కోట్లతో ఆధునికీకరించామని ఆయన సగర్వంగా తెలిపారు. ఒకప్పుడు ఈ వెనుకబడిన ప్రాంతంలో డాక్టర్ల కొరత ఎక్కువగా ఉండేదని అన్నారు. అదే ప్రాంతంలో మనకు నేడు డాక్టర్లనే తయారు చేసే ఓ మెడికల్ కళాశాలే అందుబాటులో ఉందని ఆయన ప్రజల హర్షధ్వానాల మధ్య తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలు అందుబాటులోకి వచ్చాయని, అందులో 5 మెడికల్ కళాశాలలు ఇప్పటికే ప్రారంభించారని చెప్పారు. మారుమూల ప్రాంతాల్లో సైతం అధునాతన వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇటువంటి మారు మూల ప్రాంతంలో ఇంతటి పెద్ద పెద్ద వైద్యశాలలను నిర్మించే దమ్ము జగన్‌కు తప్ప మరే ముఖ్యమంత్రికి లేదని ఆయన తెలిపారు. ఇవే కాక జగనన్న వైద్య సురక్షతో ఇంటింటికీ వచ్చి అవసరమైన వారికి ఇంటి వద్దే చికిత్స చేస్తారని ఆయన అన్నారు. దీంతో పాటు పెద్దదోర్నాలలో రూ.50 కోట్లతో సూపర్ స్పెషాలిటీ వైద్యశాల, డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం, శివసదనంలో కళ్యాణ మండపం, కమర్షియల్ కాంప్లెక్స్, ఏకలవ్య మోడల్ పాఠశాలకు అదనపు నిధులు ఇవన్నీ జగనన్న చలువే అని కొనియాడారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ సర్వీసెస్ కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ డాక్టర్ ఎస్.ఎన్ మూర్తి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రవీంద్రారెడ్డి, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ భాస్కర్‌కుమార్, ఎంపీడీఓ నాసర్‌రెడ్డి, ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస రావు, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ మజీద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుశీల పిచ్చయ్య యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు గంటా రమణారెడ్డి, జెడ్పీటీసీ దుమావత్ లతాబాయి, ఎంపీపీ గుమ్మా పద్మజ, సర్పంచ్ చిత్తూరి హారిక మండల నాయకులతో పాటు మెగా కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్



హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన చేయూత ఫొటో కాంపిటీషన్లో సాక్షి సీనియర్ ఫొటో గ్రాఫర్ ఎం.ప్రసాద్ కన్సొలేషన్ బహుమతి అందుకున్నారు. కరోనా సమయంలో మృతి చెందిన వారి పార్థివ దేహానికి అంత్యక్రియలు చేసిన సేవకుల ఫొటోకు ఈ బహుమతి పొందారు. శనివారం విజయవాడ ఓం ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు వెంకట్, ఏపీపీజేఏ రాష్ట్ర అధ్యక్షుడు విజయభాస్కర్ సర్టిఫికెట్, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు.

సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో..

గ్రూప్-1, 2 ఉద్యోగ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు

- డిసెంబర్ 4వ తేదీన ఒంగోలులో సదస్సు
- గెస్ట్ స్పీకర్‌గా సివిల్స్ విజేత బాలలత
- లక్ష్యం: గ్రామీణ, పట్టణ విద్యార్థులకు గ్రూప్-1,2 పరీక్షలపై అవగాహన కల్పించడం

సాక్షి ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రూప్-1,2 ఉద్యోగాల భర్తీకి త్వరలోనే ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో.. గ్రామీణ, పట్టణ విద్యార్థులను గ్రూప్-1, 2 స్థాయి ఉద్యోగులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో.. సాక్షిఎడ్యుకేషన్.కామ్ (www.sakshieducation.com) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉచిత అవగాహన సదస్సులు నిర్వహించనుంది. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ పోటీపరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు సాక్షిఎడ్యుకేషన్.కామ్ తోడుగా ఉంటున్న విషయం మీ అందరికీ తెల్సిందే.

గెస్ట్ స్పీకర్‌గా బాలలత :

ఎంతో మందిని పోటీ పరీక్షల్లో విజేతలుగా తీర్చిదిద్దుతున్న సివిల్స్ టాపర్ బాలలత గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సుకు గెస్ట్ స్పీకర్‌గా హాజరుకానున్నారు. ఆమె గ్రూప్ 1, 2 పరీక్షలపై అవగాహన కల్పించడంతోపాటు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయనున్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 8977625795 ఫోన్ నంబర్‌కు తమ పేరు, ఫోన్ నంబర్, జిల్లా వివరాలను వాట్సప్‌లో పంపగలరు.

ముఖ్య సమాచారం:

అవగాహన సదస్సు తేదీ: డిసెంబర్ 4, 2023 (సోమవారం)

వేదిక: కాపు కల్యాణ మండపం, అంజయ్య రోడ్, ఆర్టీసీ బస్‌స్టాండ్ దగ్గర, ఒంగోలు

సమయం: ఉదయం 09:30 నుంచి 12:30 వరకు.

క్లుప్తంగా

24 కిలోల గంజాయి స్వాధీనం


గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సెబ్ ఎస్సై.

చీమకుర్తి: మర్రిచెట్లపాలెంలో అక్రమంగా గంజాయిని విక్రయిస్తున్న ఒడిషాకు చెందిన ఇద్దరు వ్యక్తులను సెబ్ ఎస్సై నగేష్ అరెస్ట్ చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చీమకుర్తి, మర్రిచెట్లపాలెం పరిధిలో విస్తృతంగా దాడులు చేస్తున్న నేపథ్యంలో మర్రిచెట్లపాలెంలో గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు నుంచి 24 కేజీలను స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడిపై కేసు నమోదు

రాచర్ల: రాచర్ల మండలంలోని చోళ్లవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఈపనగడ్ల సాయినాథ్ అనే విద్యార్థి తాగునీటి గ్లాస్ కింద పడేశాడని పాఠశాలలో ఇంగ్లిష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బత్తిని తిరుపతి విద్యార్థికి ఒళ్లంతా వాతలు పడేలా చితకబాదాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న సాయినాథ్ తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సాయినాథ్ తండ్రి ఈపనగడ్ల చిన్న సుగాలి (సుభాని) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై ఆదిశేషయ్య తెలిపారు. గిద్దలూరు సీఐ పీ.దేవప్రభాకర్ శనివారం ఉదయం చోళ్లవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేరుకుని విచారణ చేపట్టారు.


భైరవకోన జలపాతంవద్ద జాలువారుతున్న నీరు


కోతకు గురైన గుడిమెట్ల-జి.కొత్తపల్లి రోడ్డు


ముళ్లపాడు వద్ద వర్షానికి వాలిపోయిన వరిపైరు

వాన జోరు

- నాలుగు రోజులు సరాసరి వర్షపాతం 48.5 మి.మీ

ఒంగోలు సెంట్రల్: జిల్లాలో నాలుగు రోజులుగా కురిసిన వర్షాలతో రైతన్నలు పంటల సస్యరక్షణలో, సాగులో నిమగ్నమయ్యారు. జిల్లాలోని 38 మండలాల్లో నాలుగు రోజులుగా సరాసరి వర్షపాతం 48.5 మి.మీలు నమోదైంది. జిల్లాలో శుక్రవారం 38 మండలాలకు గాను 30 మండలాల్లో వర్షపాతం నమోదైనట్లు వ్యవసాయాధికారి శ్రీనివాసరావు తెలిపారు. అందులో కొమరోలు మండలంలో అత్యధికంగా 121.8 మి.మీలు, పొన్నలూరులో 106.2, కనిగిరి 43.2, రాచర్ల 39.6, పీసీపల్లి 39, పామూరు 36.4, కంభం 36.2, గిద్దలూరు 29.8, దోర్నాల 28.6, బేస్తవారిపేట 22.6, వెలిగండ్ల 21, తర్లుపాడు 16.4, అర్ధవీడు 9.6, కొండపి 8.2, మార్కాపురం 7.6, ఎన్‌జీపాడు 7, కొత్తపట్నం 6.4, కొనకనమిట్ల 6, పెద్దారవీడు 5.8, ఎస్‌కొండ, పొదిలి 5.2, ఎస్‌ఎన్‌పాడు 3.4, పుల్లలచెరువు 3, ఒంగోలు 2.8, మర్రిపూడి, కురిచేడు, యర్రగొండపాలెంలో 1, టంగుటూరులో 0.6 మి.మీల చొప్పున నమోదయ్యాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో పొగనాట్లు, మిరప, కంది, శనగ, వరి, జొన్న పంటలు సాగు, సస్యరక్షణ చర్యలు చేపట్టారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న పగడివాగు, కతువ కాలువ

రాచర్ల: మండలంలో శనివారం ఉదయం కుండపోత వర్షం కురిసింది. శనివారం 3 గంటల నుంచి మొదలై 4 గంటల వరకూ భారీ వర్షం కురిసింది. ఉదయం కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. మండలంలో భారీ వర్షం కారణంగా గుడిమెట్ట గ్రామ సమీపంలోని కతువ కాలువ, సోమిదేవిపల్లె గ్రామ సమీపంలోని పగిడివాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కతువ కాలువ ఉధృతికి జి.కోత్తపల్లి గ్రామ సమీపంలోని రోడ్డు వంతెనతో పాటు తారు రోడ్డు కోతకు గురైంది. గుడిమెట్ట, జి.కొత్తపల్లి మేడంవారిపల్లె గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. కతువ కాలువ ఉధృతి కారణంగా గుడిమెట్ట చెరువుకి భారీగా వర్షం నీరు వచ్చి చేరుతోంది. సోమిదేవిపల్లె, శీలంవెంకటరెడ్డిపల్లె, రామాపురం, గుడిమెట్ట గ్రామాల్లోని పంటపొలాలు చెరువులను తలపిస్తున్నాయి. పొగాకు, మిరప, కంది పంట పొలాల్లో భారీగా వర్షపు నీరు వచ్చి చేరింది. శనివారం కురిసిన వర్షం కారణంగా పంట పొలాలకు ప్రాణం పోసిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనుమలవీడు, గౌతవరం నల్లరేగడి పొలాలు పదును కావడంతో రైతులు శనగ పంట సాగు చేసుకునేందుకు వీలుంటుందని రైతులు తెలిపారు.


ఉప్పలపాడు వద్ద చప్టాపై ప్రవహిస్తున్న దొక్కలవాగు

భైరవకోనలో జలపాతం వద్ద పెరిగిన నీటి ఉధృతి

సీఎస్‌పురం (పామూరు): మండల కేంద్రమైన సీఎస్‌పురంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో మూడు రోజులుగా మోస్తారు వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం ఉదయం 8 గంటలు మొదలుకుని శనివారం ఉదయం 8 గంటల వరకు మండలంలో 32.2 మి.మి. వర్షపాతం నమోదైనట్లు మండల వ్యవసాయాధికారి కంచం రాధ తెలిపారు. భైరవకోన కొండ ప్రాంతాల్లో కురిసిన వర్షానికి భైరవకోన జలపాతం నుంచి నీరు ఉధృతిగా జాలువారగా నెలల తరువాత జలపాతం జలకళను సంతరించుకుంది. అదేవిధంగా మండలంలోని ఉప్పలపాడు వద్ద డొక్కలవాగు చప్టాపై ప్రవహించగా గంటలపాటు వాహనాల రాకపోకలు నిలిచాయి. అదేవిధంగా సీఎస్‌పురం, కోవిలంపాడు గ్రామాల మధ్య డొక్కలవాగు ప్రవహిస్తోంది. వర్షం ప్రభావంతో రేగులచలక, ముళ్లపాడు గ్రామాల వద్ద 6 ఎకరాల్లో వరిపంట నీట మునిగింది. అదేవిధంగా చెన్నపునాయునిపల్లె చెరువు జలకళను సంతరించుకుంది. పంట దెబ్బతిన్న ప్రాంతాలను వ్యవసాయాధికారి కంచం రాధ, వీఏఏలు పరిశీలించి నష్ట నివారణకు రైతులకు సూచనలిచ్చారు.


మద్దిపాడు మండలంలో వేస్తున్న పొగనాట్లు


తెల్లపాడు వద్ద పొగాకులో కలుపు తీస్తున్న కూలీలు


మిరప పంట పొలంలో నిలిచిన వర్షం నీరు


మిరపలో మందు కొడుతున్న రైతు

నష్టపరిహారం చెల్లింపు వేగవంతం చేయాలి

- జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

ఒంగోలు అర్బన్: జాతీయ రహదారుల నిర్మాణాలకు సంబంధించి భూ సేకరణలో నష్టపరిహారం చెల్లింపు ప్రక్రియ వేగవంతం చేయాలని అందుకు సంబంధించిన క్లెయిమ్‌లు 15 రోజుల్లో తనకు పంపాలని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు సంబంధిత తహసీల్దార్లను ఆదేశించారు. ప్రకాశంభవనంలో భూ సేకరణ నష్టపరిహారం శనివారం అంశంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. 216, 565, 544(డి), బీకేవీ, 167(బి), 765 జాతీయ రహదారులకు సంబంధించిన నష్టపరిహార క్లెయిమ్‌లపై చర్చించారు. ఇప్పటికే అవార్డు పాస్ చేసినందున ఆయా భూములను జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ పేరుతో ఆన్‌లైన్ చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఇక నుంచి ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామన్నారు. సమీక్షలో పలు మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.


భూ సేకరణపై సమావేశం నిర్వహిస్తున్న జేసీ

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

మార్కాపురం టౌన్: రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం ఎం. చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థులను, పీఈటీలను అభినందించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ పదో తరగతికి చెందిన షేక్ నాగూర్‌వలి, అఖిల్, 9వ తరగతికి చెందిన రాఘవనాయక్, 8వ తరగతికి చెందిన సంతోష్‌లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఒంగోలులో జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలోనూ పతకం సాధించి పాఠశాలకు పేరు తీసుకునిరావాలని కోరారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్యామ్ శుభకర్, ఉపాధ్యాయుడు జీఎల్ రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు జాహ్నవి ప్రియ, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

यूनियन बैंक Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు
అంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

[illegible] ... "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా ... తేది. 15.12.2023 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

సింగరాయకొండ బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ రాజీవ్ చక్రవర్తి | సంప్రదించవలసిన ఫోన్ నెం.8210009657

1) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : 1) శ్రీ గుండుల విజయ భాస్కర్ రెడ్డి, తండ్రి. జి. వెంకటేశ్వర రెడ్డి, డి.నెం 4-40, వెంకటేశ్వర కాలనీ, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ అలవాల తిరుమల రెడ్డి, తండ్రి. సుధాకర్ రెడ్డి, 4-68, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 3) శ్రీ నల్లాపుల రవి కుమార్, తండ్రి. ఎస్. వెంకట సుబ్బయ్య, డి.నెం.9-467, ఎ వి నగర్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.
బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.8,32,230.15 పై (అక్షరాల ఎనిమిది లక్షల ముప్పై రెండు వేల రెండు వందల ముప్పై రూపాయల పదిహేను పైసలు మాత్రమే) తదుపరి జమకాని వడ్డీ, ఛార్జ్లు మరియు వ్యయాలతో సహా.

అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు

ఐటమ్ నెం.1 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్-రిజిస్ట్రేషన్ ఏరియా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.1, సర్వే నెం.[illegible] లోని విస్తీర్ణం 206.1 చ.గజములలోని ఖాళీ స్థలం శ్రీ గుండుల విజయ భాస్కర్ రెడ్డి, తండ్రి. జి. వెంకటేశ్వర రెడ్డి గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : [illegible] గారి భూమి, విస్తీర్ణం 35 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.2 యొక్క స్థలం, విస్తీర్ణం 53 అడుగులు, పడమర : 20 అడుగుల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 35 అడుగులు. ఉత్తరం : ప్లాట్ నెం.28 యొక్క స్థలం, విస్తీర్ణం 53 అడుగులు.
ఐటమ్ నెం.2 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్-రిజిస్ట్రేషన్ ఏరియా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.2, సర్వే నెం. 380/1ఎ లోని విస్తీర్ణం 141.33 చ.గజములలోని ఖాళీ స్థలం శ్రీ గుండుల విజయ భాస్కర్ రెడ్డి, తండ్రి. జి. వెంకటేశ్వర రెడ్డి గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : [illegible] గారి భూమి, విస్తీర్ణం 24 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.3 యొక్క స్థలం, విస్తీర్ణం 53 అడుగులు, పడమర : 20 అడుగుల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 24 అడుగులు, ఉత్తరం : ప్లాట్ నెం.1 యొక్క స్థలం, విస్తీర్ణం 53 అడుగులు.

రిజర్వు ధర : రూ.12,50,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,25,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

2) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : 1) శ్రీమతి గుండవరపు లక్ష్మీ కాంతమ్మ ... [illegible]
బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.16,38,062.17 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.5,30,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.53,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

ఆస్తి నెం.2 : [illegible]

రిజర్వు ధర : రూ.5,30,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.53,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

3) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]
బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.9,85,350.90 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.15,40,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,54,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

4) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]
బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.13,13,589.18 పై [illegible]
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు
ఆస్తి నెం.1 : [illegible]

రిజర్వు ధర : రూ.5,28,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.52,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

ఆస్తి నెం.2 : [illegible]

రిజర్వు ధర : రూ.6,84,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.68,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

5) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]
బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.16,27,941.05 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.15,46,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,54,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

6) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]
బకాయి మొత్తం : తేది.31.03.2023 నాటికి రూ.19,13,878.41 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.25,65,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,56,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.26,000/-

7) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]
బకాయి మొత్తం : తేది.31.03.2023 నాటికి రూ.20,10,683.95 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.11,03,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,10,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

8) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]
బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.10,56,066.13 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.15,81,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,58,100/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

9) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]
బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.15,68,671.03 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.17,63,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,76,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

10) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]
బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.12,67,238.11 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.13,05,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,30,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

11) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]
బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.14,61,132.27 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.12,04,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,20,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

12) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]
బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.16,22,732.34 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.18,78,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,87,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

13) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]
బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.17,50,718.55 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.15,80,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,58,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

14) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]
బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.13,06,898.18 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.15,50,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,55,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

15) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]
బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.16,04,249.57 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.14,92,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,49,200/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

కందుకూరు-2 బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ కె. గోపన్న | సంప్రదించవలసిన ఫోన్ నెం.8500055833

16) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]
బకాయి మొత్తం : తేది.01.09.2023 నాటికి రూ.27,83,513.59 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.6,62,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.66,200/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

17) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]
బకాయి మొత్తం : తేది.01.09.2023 నాటికి రూ.21,42,728.06 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.7,76,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.77,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

18) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]
బకాయి మొత్తం : తేది.01.09.2023 నాటికి రూ.16,42,765.97 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.30,16,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,01,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.31,000/-

19) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : 1) మెస్సర్స్ బత్తిన ట్యాక్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి బత్తిని ప్రసన్న, భర్త. వి. అశోక్ బాబు, సర్వే నెం.334, కోవూరి రోడ్డు, కందుకూరు, ప్రకాశం జిల్లా. 2) శ్రీమతి బత్తిని ప్రసన్న, భర్త. వి. అశోక్ బాబు, 1-21-3, అనంత సాగరం, కందుకూరు, ప్రకాశం జిల్లా-523105. 3) శ్రీ బత్తిని అశోక్ బాబు, తండ్రి. వి. నరసింగరావు, 1-21-3, అనంత సాగరం, కందుకూరు, ప్రకాశం జిల్లా-523105. 4) శ్రీ జోలేని కోటేశ్వర రావు, తండ్రి. బ్రహ్మయ్య, 1-121, నారిశెట్టి వారి పాలెం, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా-523105.
బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.12,72,964.03 పై (అక్షరాల పన్నెండు లక్షల డెబ్బై రెండు వేల తొమ్మిది వందల అరవై నాలుగు రూపాయల మూడు పైసలు మాత్రమే) తదుపరి జమకాని వడ్డీ, ఛార్జ్లు మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు మండలం, అనంత సాగరం గ్రామం, సర్వే నెం.172, అసెస్‌మెంట్ నెం.178, డి.నెం.1-21-3 వద్ద ఉన్న 240 చ.గజాలు మరియు అందులోని భవనము 878 చ.అడుగులు (ప్లాను ప్రకారం) యావత్తు ఆస్తి శ్రీ బత్తిని అశోక్ బాబు, తండ్రి. వి. నరసింగరావు గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : ఉమ్మడి దారి, తూర్పు : [illegible] గారి [illegible] గోడ, దక్షిణం : బత్తిని [illegible] గారి స్థలం, పడమర : పంచాయితీ రోడ్.

రిజర్వు ధర : రూ.22,46,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,24,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.23,000/-

20) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) :
1) మెస్సర్స్ రాధాకృష్ణ ఫర్నీచర్ మ్యానుఫ్యాక్చరింగ్, ప్రొప్రయిటర్ : శ్రీ కుమ్మర శ్రీనివాసులు, మెయిన్ రోడ్డు, అనంతసాగరం (గ్రా), కందుకూరు (మం), ప్రకాశం జిల్లా-523105.
2) శ్రీ కుమ్మర శ్రీనివాసులు, తండ్రి. కుమ్మర నారయ్య, పాత ఉప్పలూరు గ్రామం, చింతలదేవి పోస్ట్, కొండాపురం మండలం, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా.
3) శ్రీ వేగ కోటేశ్వర రావు, తండ్రి. వెంకట కృష్ణయ్య, ఇ.నెం.19-3-99, కావిడాసు వారి వీధి, కందుకూరు మండలం, ప్రకాశం జిల్లా-523105.
బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.12,72,964.03 పై (అక్షరాల పన్నెండు లక్షల డెబ్బై రెండు వేల తొమ్మిది వందల అరవై నాలుగు రూపాయల మూడు పైసలు మాత్రమే) తదుపరి జమకాని వడ్డీ, ఛార్జ్లు మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, యాదాల వద్దిపాలెం, వార్డు నెం.16, బ్లాక్ నెం.6, సర్వే నెం.బి 865/1ఎ1బి2ఎ1లో, డి.నెం.16-6-98లో ఉన్న 64.11 చ.గజాల నివాస స్థలం యావత్తు ఆస్తి శ్రీ కుమ్మర శ్రీనివాసులు గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : [illegible] గారి [illegible] గోడ-38.6 అ., దక్షిణం : కోటల కృష్ణా రావు గారి ఇంటి గోడ-38.6 అ., తూర్పు : [illegible] ఆంజనేయులు గారి స్థలం-16 అ., పడమర : మున్సిపాలిటీ రోడ్.

రిజర్వు ధర : రూ.7,80,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.78,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

అద్దంకి బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ జి. బాలాజీ | సంప్రదించవలసిన ఫోన్ నెం.7893535664

21) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : 1) శ్రీ వైపు వెంకట రెడ్డి, తండ్రి. చిన వెంకట రామి రెడ్డి, 402, వై.ఎస్.ఆర్ అపార్ట్‌మెంట్స్, కలవకూరు రోడ్డు, అద్దంకి, బాపట్ల జిల్లా, ఆం.ప్ర-523201. 2) శ్రీ బీజం వెంకట కృష్ణా రెడ్డి, వై.ఎస్.ఆర్ అపార్ట్‌మెంట్స్, కలవకూరు రోడ్డు, అద్దంకి, బాపట్ల జిల్లా, ఆం.ప్ర-523201.
బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.6,39,514.54 పై (అక్షరాల ఆరు లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు వందల పద్నాలుగు రూపాయల యాభై నాలుగు పైసలు మాత్రమే) తదుపరి జమకాని వడ్డీ, ఛార్జ్లు మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : బాపట్ల జిల్లా, అద్దంకి నగర పంచాయితీ & మండలం, ఉత్తర అద్దంకి, కలవకూరు రోడ్డు, [illegible] గల డి.నెం.1-56, ప్లాట్ నెం.4,5,16 & 17, సర్వే నెం.264, 266 ల నవీనమైన సబ్ డివిజన్ సర్వే నెం.264/2, 266/1ఎ వద్ద గల 804.45 చ.గజాలు విస్తీర్ణం గల స్థలంలోని 40.22 చ.గజాలు అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో గల వై.ఎస్.ఆర్. అపార్ట్‌మెంట్ నందు (ప్లింత్ ఏరియా 1380 చ.అడుగులు కామన్ వరండాతో కలిపి) 4వ అంతస్తులోని నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.402 శ్రీ వైపు వెంకట రెడ్డి గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : వరండా, తూర్పు : ఫ్లాట్ నెం.401, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : మెట్లు.

రిజర్వు ధర : రూ.24,69,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.2,46,900/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/-

కొరిశపాడు-ఉప్పలపాడు బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ జి. తులసీరామ్ | సంప్రదించవలసిన ఫోన్ నెం.9490597625

22) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : 1) మెస్సర్స్ ఆను రెడీమేడ్ గార్మెంట్స్ ప్రొప్రయిటర్ : శ్రీమతి కరచేటి సునీత, షాప్ నెం.4-115/4, నద్దులూరు రోడ్డు, కొండపి, ప్రకాశం జిల్లా. 2) శ్రీమతి కరచేటి సునీత, భర్త. రంగయ్య, డి.నెం.2-61, కొండపి గ్రామం, కొండపి మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర 3) శ్రీ కరచేటి రంగయ్య, తండ్రి. రమణయ్య, డి.నెం.2-61, కొండపి గ్రామం, కొండపి మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం : తేది.30.04.2023 నాటికి రూ.14,22,394.74 పై (అక్షరాల పద్నాలుగు లక్షల ఇరవై రెండు వేల మూడు వందల తొంభై నాలుగు రూపాయల డెబ్బై నాలుగు పైసలు మాత్రమే) తదుపరి జమకాని వడ్డీ, ఛార్జ్లు మరియు వ్యయాలతో సహా.
అమ్మకమునకు నిర్దేశించబడిన స్థిరాస్తుల యొక్క సంక్షిప్త వివరములు : ప్రకాశం జిల్లా, కొండపి గ్రామం & మండలం, డోర్ నెం.2-61, సర్వే నెం.115 మరియు 117/1 వద్ద 202 చ.గజాలు లేదా 168.68 చ.మీటర్ల విస్తీర్ణం గల భూమి & నివాసయోగ్యమైన భవనం (ప్లింత్ ఏరియా 487.50 చ.అడుగులు) అన్ని అటాచ్‌మెంట్ హక్కులతో గల యావత్తు ఆస్తి యజమాని శ్రీమతి కరచేటి సునీత, భర్త. రంగయ్య గారికి చెందినది. హద్దులు : ఉత్తరం : బజారు, తూర్పు : బసవాని సోమయ్య గారి ఇల్లు మరియు బజారు, దక్షిణం : కుమ్మర రమణయ్య గారికి చెందిన స్థలం, పడమర : దామరమడుగు నాగేశ్వర రావు గారి ఇంటి స్థలం.

రిజర్వు ధర : రూ.14,75,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,47,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-

రావినూతల బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ బి.జయపాల్ రెడ్డి | సంప్రదించవలసిన ఫోన్ నెం.9010699165

23) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : 1. మెస్సర్స్ సాయి రమణ పీవీ ఫార్మ్స్, ప్రొప్రైటర్ : శ్రీ సంకు వెంకట రమణ, తండ్రి : శ్రీ మధుసూదనరావు, డి.నెం.4-4-166, 5/2వ లైను, చంద్రమౌళినగర్, కీర్తి టవర్స్ ఎదురుగా, గుంటూరు, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.పిన్ కోడ్-522007. 2. శ్రీ సంకు వెంకట రమణ, తండ్రి : [illegible]
బకాయి మొత్తం : తేది.30.06.2023 నాటికి రూ.50,98,453.29 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.55,86,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.5,58,600/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.56,000/-

కొత్తపేట బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు : శ్రీ జి. శ్రీనివాస రావు | సంప్రదించవలసిన ఫోన్ నెం.9494348101

24) ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు) : [illegible]
బకాయి మొత్తం : తేది.31.03.2023 నాటికి రూ.25,66,026.35 పై [illegible]
[illegible]

రిజర్వు ధర : రూ.32,82,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,29,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.33,000/-

(మిగతా 11వ పేజీలో)

ముగిసిన ఖోఖో శిక్షణ


ఖోఖో శిక్షణ ముగించుకున్న క్రీడాకారిణులు

చీమకుర్తి: సంతనూతలపాడు జెడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న ఖోఖో శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ నెల 14 నుంచి 25వ తేదీ వరకు ఖోఖో పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు స్కూలు గేమ్స్ ఫెడరేషన్, ప్రకాశం జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. శిక్షణ ముగించుకున్న క్రీడాకారులు నేటి నుంచి నరసరావుపేటలో జరిగే సబ్ జూనియర్ ఖోఖో పోటీల్లో పాల్గొననున్నట్లు పీడీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. క్రీడాకారులకు ప్రసన్నాంజనేయరెడ్డి, రమణారెడ్డి ఆర్థిక సహకారంతో స్పోర్ట్స్ డ్రెస్ అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, ఖోఖో అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ పోస్టుల పరీక్షలు వాయిదా వేయాలి


కలెక్టర్ దినేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న జయరాం

ఒంగోలు అర్బన్: ఎయిడెడ్ పాఠశాలల్లో టీచర్ పోస్టుల భర్తీకి నిర్వహిస్తున్న పరీక్షలు వాయిదా వేయాలని, సరైన ప్రణాళికతో పరీక్షలు నిర్వహించడం లేదని బీసీ నేత జయరాం శనివారం కలెక్టర్ దినేష్‌కుమార్‌ను ప్రకాశం భవనంలో కలిసి విజ్ఞప్తి చేశారు. దాదాపు 10 కేటగిరీల్లో ఖాళీ పోస్టులకు పరీక్షలు నిర్వహించాల్సి ఉందన్నారు. కామన్‌గా నిర్వహించాల్సిన కేటగిరీలకు సంబంధించి ఒకేరోజు పరీక్షలు నిర్వహించడం వలన అర్హత ఉన్న అభ్యర్థులు అన్ని కేటగిరీల్లో పరీక్షలకు హాజరుకాలేని పరిస్థితి ఉందన్నారు. పరిశీలించి పరీక్షలను వాయిదా వేసి అభ్యర్థులకు నష్టం కలగకుండా పక్కా ప్రణాళికతో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్యాకేజీ తీసుకుని నోరుజారకు..!

- అక్కసుతో బాలినేనిపై విమర్శలు చేయకు
- ప్రజల కోసం బాలినేని తపనపడుతుంటే.. నిరాధార ఆరోపణలు చేయడం సిగ్గుచేటు
- చిల్లర వ్యాపారం ఆగిందనే బాధలో స్థాయి మరిచి విమర్శిస్తే ఇబ్బందులు తప్పవు
- టీడీపీ నాయకుడు శశిభూషణ్‌ను హెచ్చరించిన వైఎస్సార్ సీపీ ఎస్సీ నాయకులు
- అభివృద్ధి, సంక్షేమంపై చర్చకు రావాలని సవాల్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చీమకుర్తి జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, పాల్గొన్న నాయకులు

ఒంగోలు టౌన్: సిట్ విచారణతో టీడీపీ నాయకుల చిల్లర వ్యాపారం ఆగిపోయిందన్న అక్కసుతో వారంతా కలిసి ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని చీమకుర్తి జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు విమర్శించారు. స్థానిక వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఎస్సీ సెల్ నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సిట్ విచారణతో టీడీపీ నాయకుల దౌర్జన్యాలు ఆగాయని, పేదల ఇళ్ల కబ్జాలు చేయడం ఆగిపోయిందని అన్నారు. అసలు నిందితులు బయటపడతారన్న భయంతో ఊపిరాడక బరితెగించి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ నాయకులు వారి హయాంలో ప్రజలకు చేసిందేమీ లేకపోవడంతో పాటు రాబోయే ఎన్నికల్లో గెలుపుపై నమ్మకంలేక దిగజారుడు రాజకీయాలకు తెరతీశారని చెప్పారు. వ్యక్తిగత విమర్శలు మాని అభివృద్ధి, సంక్షేమంపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఒంగోలు నియోజకవర్గం నుంచి 5 సార్లు బాలినేని శ్రీనివాసరెడ్డి గెలిచారని, ఒకసారి గెలిచిన దామచర్ల జనార్దన్‌ను రెండోసారికే ప్రజలు ఎందుకు ఓడించారో అర్థం చేసుకోవాలని హితవు పలికారు. 2019 ఎన్నికల్లో ప్రజలు ఛీత్కరించిన తర్వాత ఇప్పటి వరకు కనీసం ఒక్క ఓటు పెరిగిన దాఖలాలు లేకనే బాలినేనిపై విమర్శలకు దిగుతున్నారని ఎద్దేవా చేశారు. దళిత సోదరులతో విమర్శలు చేయించడం మాని మీ దగ్గర ఏదైనా ఆధారాలుంటే నేరుగా మాట్లాడే దమ్ముంటే మీ నాయకుడు ముందుకొస్తే బాలినేని సమాధానం చెబుతారని స్పష్టం చేశారు. బాలినేని నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్నారని, ఆయన నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో జిల్లాలోని అన్ని సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన బస్సుయాత్ర విజయవంతం కావడమే అందుకు నిదర్శనమన్నారు. వేలాదిగా తరలివచ్చిన ప్రజలను చూసి టీడీపీ నాయకులు కళ్లు, నోరు మూసుకుని ఇళ్లలో కూర్చున్నారని చెప్పారు.

టీడీపీలో నీ స్థాయి ఏంటో చెప్పు శశిభూషణ్...

రెండు రోజుల క్రితం టీడీపీ ప్రెస్‌మీట్‌లో విమర్శలు చేసిన శశిభూషణ్ తన స్థాయి ఏమిటో, ఆ పార్టీలో పదవేంటో చెప్పాలని వేమా శ్రీనివాసరావు ప్రశ్నించారు. ప్యాకేజీ తీసుకుని నోరుజారితే ఇబ్బందులు పడతావంటూ అతన్ని హెచ్చరించారు. బాలినేని శ్రీనివాసరెడ్డిని పేరు పెట్టి విమర్శలు చేసే స్థాయి శశిభూషణ్‌కు లేదన్నారు. కేవలం ఉనికి కోసం విమర్శలకు పాల్పడితే ఊరుకోమని వైఎస్సార్ సీపీ నాయకుడు రాయపాటి అంకయ్య స్పష్టం చేశారు. నీలాగా డబ్బు తీసుకుని ఎన్నికల్లో పోటీ చేసేవాళ్లు ఇక్కడ ఎవరూ లేరని, బుక్కా పకీర్లు ఎవరో నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసని అన్నారు. వాసన్నను ఏకవచనంతో విమర్శించే స్థాయి నీకు లేదని, కనీసం ఆయన పేరును పలకరించే అర్హత కూడా నీకు లేదని శశిభూషణ్‌పై మండిపడ్డారు. 50 ఇళ్ల వరకు ప్రత్యేకంగా ఎన్నికలు పెడితే మా గృహసారథుల మీద కూడా గెలవడం చేతకాని నువ్వు.. స్థాయి మరిచి విమర్శలు చేస్తే సహించేది లేదని ఘాటుగా హెచ్చరించారు. టీడీపీ నాయకుడిగా చెప్పకుంటున్న శశిభూషణ్ లోకజ్ఞానం లేనివాళ్లతో కలిసి తిరుగుతుంటాడని, అతడి బండారం అందరికీ తెలిసిందే అని వైఎస్సార్ సీపీ ఎస్సీ నాయకుడు ఉన్నం బుజ్జి విమర్శించారు. అతని కేరాఫ్ అడ్రస్ ఎమ్మార్వో ఆఫీసు కాదా.? నకిలీ పత్రాలు సృష్టించడం అతని వ్యాపారం కాదా..? అని నిలదీశారు. నువ్వు తయారు చేసిన నకిలీ పట్టాలు తీసుకొస్తా, నువ్వు చర్చకు రా అంటూ సవాల్ విసిరారు. 20 వేలు, 25 వేల రూపాయలకు నకిలీ పట్టాలు అమ్ముకునే నువ్వు బాలినేనిని విమర్శించడం మంచి పద్ధతి కాదన్నారు. నువ్వు ఎక్కడెక్కడ పట్టాలు సృష్టించావో, నీ పార్టనర్స్ ఎవరో తెలుసని, మర్యాదగా మాట్లాడటం నేర్చుకో అని హితవు పలికారు. నిన్ను టీడీపీ నాయకులు బూచిలా వాడుకుంటున్నారని, ఇంకోసారి బాలినేని శ్రీనివాసరెడ్డి, ప్రణీత్‌రెడ్డిపై విమర్శలు చేస్తే సహించేది లేదని, ఎస్సీలు తగిన గుణపాఠం చెబుతారని శశిభూషణ్‌ను హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో వైఎస్సార్ సీపీ మహిళా విభాగం కోశాధికారి సీహెచ్ సువర్ణ, జోనల్ ఇన్‌చార్జి బడుగు ఇందిర, నాయకులు కరవది సుబ్బారావు, పత్రా బంగారం, బత్తుల మరియమ్మ, పసుమర్తి గోపి తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులను జాగ్రత్తగా నిర్వహించాలి

- డీఈఓ సుబ్బారావు

మద్దిపాడు: నాడు-నేడు కార్యక్రమం మంజూరైన అంగన్‌వాడీ పాఠశాలల్లో పనులను జాగ్రత్తగా వేగంగా పూర్తి చేసుకోవాలని డీఈఓ వీఎస్ సుబ్బారావు సూచించారు. శనివారం మద్దిపాడు మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ఐసీడీఎస్ మద్దిపాడు ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల్లో గల 134 అంగన్‌వాడీ సెంటర్ల ఆధునికీకరణకు అధికారులు అనుమతులిచ్చారని తెలిపారు. సొంత భవనాలు కలిగిన అంగన్‌వాడీ వర్కర్లు ఆ భవనాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, పెయింటింగ్ మొదలైన పనులు చేయించుకోవాలని చెప్పారు. అందుకు ముందుగానే ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ఎస్టిమేషన్లు వేయించుకోవాలన్నారు. అంగన్‌వాడీల్లో కమిటీల ఏర్పాటు చేసుకుని బ్యాంక్ అకౌంట్లు తెరవాలన్నారు. పనులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటుందని, అలసత్వం వహించవద్దని అన్నారు. సమావేశంలో సీడీపీఓ ఇవాంజిలిన్, ఎంఈఓ ఎంవీఆర్ ఆంజనేయులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ సుబ్బారావు

పేదల అభివృద్ధికి సహకరించండి


మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మిని సత్కరిస్తున్న జెడ్పీటీసీ, ప్రజాసంఘాల నాయకులు

చీమకుర్తి: పేదల అభివృద్ధికి సహకరించాలని జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, ప్రజాసంఘాల నాయకులు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల నూతనంగా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజ్యలక్ష్మి, భర్త పూర్ణచంద్రరావును శనివారం మున్సిపల్ కార్యాలయంలో పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అణగారిన కులాల ఐక్యవేదిక నాయకులు పేరం శ్రీనివాసరావు, పిన్నిక శ్రీనివాసరావు, కడవ రామకృష్ణ, కేవీపీఎస్, పద్మశాలీయుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

డీలర్లు నిబంధనలు పాటించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ రమేష్‌బాబు

ఒంగోలు సెంట్రల్: ఎరువులు, పురుగుమందుల దుకాణాల డీలర్లు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వ్యవసాయశాఖ ఒంగోలు ఏడీఏ రమేష్‌బాబు స్పష్టం చేశారు. స్థానిక ఏడీఏ కార్యాలయంలో శనివారం ఒంగోలు డివిజన్ పరిధిలోని ఫెర్టిలైజర్స్ దుకాణాల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ రమేష్‌బాబు మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా స్టాకు రిజిస్టర్, బిల్ బుక్స్ సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. స్టాకు వివరాలు నోటీస్ బోర్డులో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కోరారు. ఎంఆర్‌పీ ధరలకు మించి అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి డీలర్‌కు అర్హత పత్రాలు ఉండాలని, లేకుంటే జనవరి నుంచి లైసెన్స్ రద్దు చేస్తామని స్పష్టం చేశారు. డీలర్ల సంఘ బాధ్యుడు రమణారెడ్డి, డివిజన్ పరిధిలోని వ్యవసాయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లింగ వివక్ష లేని సమాజాన్ని తీర్చిదిద్దాలి



అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ అంజిరెడ్డి

కొత్తపట్నం: లింగవివక్ష లేని సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి అన్నారు. స్థానిక మండల సమైక్యలో జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా శనివారం నిర్వహించిన సమావేశానికి ఏపీఎం షేక్ రజియాసుల్తాన్ బేగం అధ్యక్షత వహించగా, ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. మగ, ఆడ తేడా లేకుండా అందరినీ సమానంగా చూడాలన్నారు. మహిళలపై వివక్ష చాలా వరకు తగ్గిపోయిందన్నారు. అన్ని రంగాల్లో పురుషులతో మహిళలు పోటీ పడుతున్నారని తెలిపారు. మహిళలకు ప్రభుత్వం అమలు చేసే పథకాలను వివరించాలని వీవోఏలను ఆదేశించారు. అనంతరం స్థానిక వెలుగు కార్యాలయం నుంచి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. పెరటి కోళ్లను ఎంపీపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. సమావేశంలో ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత, అల్లూరు ఎంపీటీసీ సభ్యుడు మిట్నసల శాంతారావు, ఈవోఆర్డీ ఏ బాలచెన్నయ్య, ఎంపీటీసీ సభ్యురాలు చలంచర్ల తిరుపతమ్మ, వెలుగు సీసీలు, వీవోఏలు, గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

పేస్ కాలేజీలో...

ఒంగోలు సెంట్రల్: స్థానిక పేస్ కాలేజీలో శనివారం 'ఇంటర్నేషనల్ డే ఫర్ ద ఎలిమినేషన్ ఆఫ్ వయొలెన్స్ ఎగైనెస్ట్ ఉమెన్' అనే అంశంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై విద్యార్థులు ఉపన్యసించారు. పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మూర్తి, అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ వీరాంజనేయులు, ఏఓ రమణబాబు, పలు విభాగాల హెడ్‌లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పథకాలన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి


మాట్లాడుతున్న ఎంపీపీ అంజిరెడ్డి

కొత్తపట్నం: కేంద్ర ప్రభుత్వ పథకాలన్నింటినీ కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో వికసిత్ భారత సంకల్ప యాత్ర ప్రోగ్రాం ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వికసిత్ భారత సంకల్ప యాత్రపై అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించి మాట్లాడారు. అర్హత ఉండి పథకాలు రాని వారిని గుర్తించి వారికి పథకాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పాలకవర్గ సభ్యులు పాల్గొనాలని సూచించారు. ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత మాట్లాడుతూ వికసిత్ భారత సంకల్ప యాత్ర ఈ నెల 29న ప్రారంభమవుతుందని తెలిపారు. ఈవోఆర్డీ ఏ బాలచెన్నయ్య, ఏపీఎం షేక్ రజియా సుల్తాన్ బేగం, అల్లూరు ఎంపీటీసీ సభ్యుడు మిట్నసల శాంతారావు, చలంచర్ల తిరుపతమ్మ, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, ఫిషరీస్ అసిస్టెంట్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో త్రోవగుంట హైస్కూలు విద్యార్థుల ప్రతిభ


విజేతలైన విద్యార్థులతో హెచ్‌ఎం బ్రహ్మయ్య, పీడీ బేగం

ఒంగోలు రూరల్: గుంటూరు, విజయవాడ కేంద్రాలుగా జరిగిన పలు క్రీడా పోటీల్లో త్రోవగుంట జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని హెచ్‌ఎం చల్లా బ్రహ్మయ్య, పీడీ అజీరాబేగం తెలిపారు. శనివారం హైస్కూలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. గుంటూరులో జరిగిన అండర్-17 బేస్‌బాల్ పోటీల్లో హైస్కూలుకు చెందిన ప్రవల్లిక, హరిణి బంగారు పతకాన్ని సాధించినట్లు తెలిపారు. అండర్-14 విభాగంలో అభిరామ్ ప్రతిభ కనబరిచి జాతీయ టీంకు ఎంపికైనట్లు చెప్పారు. విజయవాడలో జరిగిన అండర్-17 పోటీల్లో సీహెచ్ వరుణ్ జిల్లా తరఫున ఆడి స్టేట్‌లో 3వ బహుమతి సాధించినట్లు తెలిపారు. అండర్-11 టేబుల్ టెన్నిస్ పోటీల్లో 11 మంది పాఠశాల విద్యార్థుల్లో ఆరుగురు బాలురు, ఐదుగురు బాలికలు ప్రతిభ కనబరిచి పతకాలు పొందినట్లు హెచ్‌ఎం, పీడీ వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

వరిలో సస్యరక్షణపై పొలంబడి


రైతులకు సూచనలు చేస్తున్న డీఆర్‌సీ వ్యవసాయాధికారి శేషమ్మ

ఒంగోలు సెంట్రల్: వరి పంటలో సస్యరక్షణ చర్యలపై జిల్లా వనరుల కేంద్రం (డీఆర్‌సీ) వ్యవసాయాధికారి శేషమ్మ ఆధ్వర్యంలో చీమకుర్తి మండలం పాటిమీదపాలెంలో రైతు చీదర్ల కోటయ్య పొలంలో శనివారం ఫార్మర్ ఫీల్డ్ నిర్వహించారు. అగ్గి తెగులు, జింక్ లోపాలకు మధ్య వ్యత్యాసాన్ని, నీటి యాజమాన్యం, ఆకుచుట్టు పురుగు, ఉల్లికోడు నివారణ చర్యలను రైతులకు వివరించారు. వీఏఏ శృతి, ఎంటీ శ్రీరామ్ పాల్గొన్నారు.